తెగిన విద్యుత్ తీగలను సరిచేస్తున్న సిబ్బంది

ఏడునూతులలో విద్యుత్ పునరుద్ధరణ

'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

కొడకండ్ల, డిసెంబర్ 12 : మండలంలోని ఏడునూతులలో తెగిన విద్యుత్ తీగలను సంబంధిత అధికారులు సరిచేసి కరెంట్‌ను పునరుద్ధరిచారు. దీంతో రైతులకు విద్యుత్ సమస్య పరిష్కారమైంది. వివరాల్లోకి వెళ్తే.. ఏడునూతుల నుంచి పాలకుర్తి మండలంలోని వావిలాల గ్రామానికి వెళ్లే రోడ్డుపై నాలుగు రోజుల క్రితం విద్యుత్ తీగలు తెగి రోడ్డుపై పడిపోయాయి. గమనించిన స్థానికులు విద్యుత్ అధికారులకు సమాచారం అందించి ప్రాణనష్టం జరగకుండా కరెంట్ సరఫరాను నిలిపి వేయించారు. అనంతరం మూడు రోజులైనా వాటిని అధికారులు సరిచేసి పునరుద్ధరిం చకపోవడంతో సుమారు 25 ఎకరాలకు పంపుసెట్ల ద్వారా రైతులు నీరు పెట్టలేని పరిస్థితి ఏర్పడింది. పంటలు ఎండిపోతుండడంతో 'విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ఎండుతున్న పొలాలు' శీర్షికన నమస్తే తెలంగాణలో మంగళవారం కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన సంబంధిత అధికారులు విద్యుత్ తీగలను సరిచేశారు. మరమ్మతులు చేసి పునరుద్ధరించడంతో స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు.

పదో తరగతి విద్యార్థులతో కల్నల్ నరేందర్‌రెడ్డి

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

బచ్చన్నపేట, జనవరి 28 : విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి లక్ష్యాలను సాధించాలని కల్నల్ నరేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు వార్షిక పరీక్షల్లో 10 జీపీఏ సాధిస్తే రూ.10 వేలు నగదు అందిస్తానని తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలోని 10 ఉన్నత పాఠశాలల్లో కనీసం 40 మంది విద్యార్థులు గణిత శాస్త్రంలో రాణించేలా నిపుణులు విష్ణుకుమార్‌తో ప్రత్యేక బోధన ఇప్పిస్తున్నామని ఆయన వివరించారు. రూ.10 వేల బహుమతి సాధించిన విద్యార్థులను ఎడ్యుకేషనల్ టూర్‌కు తీసుకెళ్తానని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గొట్టె కనకయ్య, గట్టు రామచంద్రం పాల్గొన్నారు.

ఏల సుందర్‌ను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సేవా కార్యక్రమాలు చేపడుతున్న సుందర్‌కు సన్మానం

దేవరుప్పుల, జనవరి 28: మండలంలో సామాజిక సేవ నిర్వహిస్తున్న మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఏల సుందర్‌ను మంగళవారం ఘనంగా సన్మానించారు. మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం చేయడం, పలు గ్రామాల్లో ప్రజలకు నష్టం కలిగిస్తున్న వానరాలను బంధించి అడవులకు తరలించేలా కృషి చేసిన ఏల సుందర్‌ను అభినందించారు. దేవరుప్పుల వాగుపై నిర్మించిన హైలెవల్ వంతెన మూల మలుపు వద్ద ప్రమాదాల నివారణకు ఇనుప రెయిలింగ్ ఏర్పాటు చేయడంతో వాహనదారులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ యూత్ నాయకులు జోగు సుదర్శన్, జోగు మధు, ఉప్పల సామ్రాట్, ప్రదీప్, కిరణ్,ఉప్పుల మహేశ్ తదితరులు ఏల సుందర్‌ను వారి నివాసంలో కలిసి ఘనంగా సత్కరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

డాక్యుమెంట్స్ పోయినవి
అజ్మీర కళ్యాణి,భర్త: పెద్దన్నకుమార్, R/o ఇ.నెం. 3-285/6/5B, అమరావతినగర్, హన్మకొండ. డాక్యుమెంట్స్ నెం. 7899/2015 గలవి ఖమ్మం నుండి మోదుగడ్డ తండాకు బైక్‌పై వస్తున్న క్రమంలో పోయినవి. ఎంత వెతికినా దొరకలేదు. దొరికినవారు సంప్రదించగలరు.
సెల్: 7893283005

CHANGE OF NAME
*I, SUKANYA (Old Name) W/o: ARSHANAPALLY SREEDHAR RAO, CHANGED MY NAME AS ARSHANAPALLY SUKANYA (New Name) W/o: ARSHANAPALLY SREEDHAR RAO, R/o: HANAMKONDA -506001, TGS, INDIA.
NTW-7709

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

నేడు దేవరుప్పలలో ఇసుక వేలం

దేవరుప్పుల, జనవరి 28: మండలంలోని పలు ప్రాంతాల నుంచి అనుమతులు లేకుం డా తరలించిన ఇసుక ట్రాక్టర్లను పోలీసులు సీజ్ చేసిన నేపథ్యంలో నేడు ఇసుక వేలం నిర్వహించనున్నారు. ఈ మేరకు తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రెండు ట్రాక్టర్ల ఇసుకను బుధవారం ఉదయం 11 గంటలకు వేలం వేస్తున్నట్లు తెలిపారు. ఆవసరమైన వారు వేలంలో పాల్గొనాలని ఆయన సూచించారు.

తిడుగులో ద్విచక్రవాహనం చోరీ

జఫర్‌గఢ్, జనవరి 28 : మండలంలోని తిడుగులో తీగల రాజుకు చెందిన బైక్ చోరీకి గురైందని ఎస్సై రామ్‌చరణ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. తిడుగుకు చెందిన రైతు తీగల రాజు ఇటీవల బైక్ కొనుగోలు చేశాడు. ఈ నెల 27వ తేదీ రాత్రి వ్యవసాయ పనులకు బైక్‌పై వెళ్లి వచ్చాక, అదే రాత్రి ఇంటి ఆవరణలో పెట్టి నిద్రించాడు. మంగళవారం ఉదయం బైక్ కనిపించకపోవడంతో చుట్టు పక్కల వెతికినా ఫలితం లేకుండాపోయింది. బాధితుడు తీగల రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామ్‌చరణ్ తెలిపారు.

రోడ్ సేఫ్టీపై అవగాహన

మడికొండ, జనవరి 28: మడికొండ పోలీస్ స్టేషన్ పరిధి అయోధ్యపురంలోని కోచ్ ఫ్యాక్టరీలో సిబ్బందికి రహదారి భద్రతపై మడికొండ ఎస్సై రాజ్‌కుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 100 డయల్, 1930 డయల్, సైబర్ నేరాలు, మత్తు పదార్థాలు సేవించడం వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. వీటిని నియంత్రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ జయరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజలు సహకరించాలి

స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపల్ కమిషనర్ ఎన్ కృష్ణారెడ్డి

మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్‌ను సత్కరిస్తున్న కమిషనర్ కృష్ణారెడ్డి, సిబ్బంది

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 28 : ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న స్టేషన్‌ఘన్‌పూర్‌ను రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీగా ప్రకటించి అమల్లోకి తీసుకొచ్చినందున పట్టణ అభివృద్ధికి అందరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ నిమ్మ కృష్ణారెడ్డి అన్నారు. స్టేషన్ ఘన్‌పూర్, శివునిపల్లి, చాగల్ గ్రామాలను కలుపుతూ పురపాలక సంఘంగా ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. మంగళవారం మూడు గ్రామ పంచాయతీల కార్యదర్శులు, సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. అనంతరం కృష్ణారెడ్డి విలేకరులతో మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ కడియం కావ్య సహకారంతో మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తామన్నారు. మున్సిపల్ పరిధిలో పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ దీపాల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతానన్నారు. మూడు గ్రామ పంచాయతీల ఆదాయం, వ్యయం, ఎంత మంది సిబ్బంది పనిచేస్తున్నారనే వివరాలు తెలుసుకుంటానని ఆయన పేర్కొన్నారు. మంగళవారం నుంచే క్యాష్ బుక్, రిజిస్టర్లు ఫ్రీజ్ చేస్తామన్నారు. మూడు గ్రామాల గ్రామ పంచాయతీలకు చెందిన సిబ్బంది మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తారా, లేక గ్రామ పంచాయతీ పరిధిలో పనిచేస్తారా అనేది వారు నిర్ణయించు వాల్సి ఉందన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీగా మారడంతో ఇక్కడ ధరలు పెరుగుతాయని అందరూ అనుకుంటున్నా అలాంటిదేమీ ఉండదన్నారు. రాష్ట్ర ప్ర భుత్వ నిధులతో మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుందన్నారు. స్థానికంగా ఎవరికి ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

మున్సిపల్ ఇన్‌చార్జి స్పెషల్ ఆఫీసర్‌గా షాహిద్ మసూద్

ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్‌గా ఎన్ కృష్ణారెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టగా, షాహిద్ మసూద్ ఇన్‌చార్జి స్పెషల్ ఆఫీసర్‌గా మంగళవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ఎన్ కృష్ణారెడ్డి, స్టేషన్ ఘన్‌పూర్, చాగల్ గ్రామాల కార్యదర్శులు, లింగయ్య, ఏదునూరి సత్యం, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, బిల్ కలెక్టర్ సుమలతతో పాట కాంగ్రెస్ శ్రేణులు, మాజీ ప్రజా ప్రతినిధులు స్పెషల్ ఆఫీసర్ షాహిద్ మసూద్‌కు మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో సంబురాలు

స్టేషన్ ఘన్‌పూర్‌లో సంబురాలు జరుపుతున్న స్థానికులు

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 28 : స్టేషన్ ఘన్‌పూర్‌ను మున్సిపాలిటీగా ప్రభుత్వం ప్రకటించి అధికారికంగా అమల్లోకి తేవడంతో స్థానికులు సంబురాలు నిర్వహించారు. మంగళవారం స్టేషన్ ఘన్‌పూర్, శివునిపల్లి, చాగల్ ప్రజలు పటాకులు కాల్చి వేడుకలు నిర్వహించారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు మాజీ మార్కెట్ చైర్మన్ చింతకుంట్ల నరేందర్‌రెడ్డి, బెలిదె వెంకన్న, మార్కెట్ చైర్పర్సన్ జే లావణ్యాశిరీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, గ్రామస్తులు పటాకులు కాల్చారు. స్థానిక సంస్థల ఎన్నికల వరకు స్టేషన్ ఘన్‌పూర్‌ను మున్సిపాలిటీగా ప్రభుత్వం ప్రకటిస్తుందో లేదో అని ఎదురు చూశామన్నారు. మున్సిపాలిటీగా ప్రభుత్వం ప్రకటించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జూలుకుంట్ల శిరీష్‌రెడ్డి, పోగుల సారంగపాణి, అంబటి కిషన్ రాజు, గన్ను న ర్సింహులు, సున్నం యాదగిరి, మంతెన ఇంద్రారెడ్డి, కొలిపాక సతీశ్, తెల్లాకుల రామకృష్ణ, గట్టు రమేశ్, గట్టు చేరాలు, చింత ఎల్లయ్య, వెంకటయ్య, గుర్రం రాజు, ఫాతికుమార్, గట్టు మనోహర్, జ్యోతిరెడ్డి, చిగురు సరిత, గాదె అరుణ తదితరులు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణ సహకార సంఘం జిల్లా అధ్యక్షుడిగా గణేశ్

బచ్చన్నపేట, జనవరి 28 : నాయీబ్రాహ్మణ సహకార సంఘం జిల్లా అధ్యక్షుడిగా జిల్లెల్ల గణేశ్‌ను ఎన్నుకున్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గణేశ్‌ను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా కొత్తపల్లి అభినాష్, కోశాధికారిగా కల్పగూరి ప్రభాకర్, కార్యవర్గ సభ్యులుగా లక్ష్మీనారాయణ, మల్లేశ్, మధు, హరినాథ్, కిష్టయ్య, వీరస్వామి, రాములు, వేణు, శ్రీరాములు ఎన్నికయ్యారు. గణేశ్ మాట్లాడుతూ సభ్యులు ప్రతినెలా కిస్తీ సకాలంలో చెల్లించాలన్నారు. సహకార సంఘం అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. సమిష్టిగా ముందుకు సాగితేనే సమస్యల ను పరిష్కరించుకోవడంతోపాటు అభివృద్ధి కొనసాగుతుందని పేర్కొన్నారు.

గురుకుల పాఠశాలలో వసతులపై కలెక్టర్ పరిశీలన

మెనూ అమలుపై తనిఖీ

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా

దేవరుప్పుల, జనవరి 28: మండల కేంద్రంలోని కసూర్బాగాంధీ బాలికల గురుకుల పాఠశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా తనిఖీ చేశారు. బాలికా శిశు సంక్షేమాధికారి గౌసియా బేగంతో కలిసి పాఠశాలను పూర్తి స్థాయిలో పరిశీలించారు. తరగతి గదులు, స్టోర్ రూం, టాయిలెట్లు, వంట గది, డైనింగ్ హాల్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రికార్డులకు తనిఖీ చేశారు. అటెండెన్స్ రిజిస్టర్‌లో అకౌంటెంట్ గుగులోత్ హరిత అనుమతులు తీసుకోకుండా తొమ్మిది రోజులుగా విధులకు హాజరుకావడం లేదని తెలిసింది. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్ హరితను వెంటనే సస్పెండ్ చేశారు. ఇక పాఠశాలలో స్వీపర్‌గా పనిచేసున్న సీహెచ్, మమత నెల రోజులుగా పాఠశాలకు రావడంలేదని, వచ్చినా సమయపాలన పాటించదని కలెక్టర్ దృష్టికి రావడంతో ఆమెపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారికి సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వంటగదిని పరిశీలించారు. ఆట స్థలాన్ని శుభ్రం చేయాలని ప్రత్యేకాధికారి సుకన్యకు తెలిపారు. విద్యార్థుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న స్వాతి

జనగామ చౌరస్తా, జనవరి 28 : రోడ్డు భద్రతపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జనగామ ఆర్టీసీ డిపో మేనేజర్ స్వాతి అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన స్వాతి మాట్లాడుతూ డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్‌ఫోన్ మాట్లాడకూడదని, అతివేగంగా వాహనాలు నడుపొద్దని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని కోరారు. అనంతరం వ్యాస రచన పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం పొందిన విద్యార్థులు ఎం రుచిత, బీ కృష్ణవేణి, ఎం శ్రీవల్లికి ఆమె బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డిపో ఆఫీస్ సూపరింటెండెంట్ వై యాదమణిరావు, కంట్రోలర్ టీబీఎస్ రెడ్డి పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు శిక్షణ

బచ్చన్నపేట, జనవరి 28 : మండల కేంద్రంలోని రచన మండల సమాఖ్యలో మంగళవారం గ్రామైక్య సంఘాలకు బైలాపై శిక్షణ ఇచ్చారు. ఏపీఎం కొత్తపల్లి నాగేశ్వర్‌రావు నేతృత్వంలో వీవోఏకు మాస్ 1995 చట్టం ప్రకారం రిజిస్టర్ అయిన సంఘాలకు నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని సంఘాలను సమర్థవంతంగా ముందుకు నడిపించేలా వీవోఏ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు విజయశాంతి, కార్యదర్శి లావణ్య, కోశాధికారి మంజుల, సీసీలు విజయలక్ష్మి, నర్సింహులు, తిరుమల పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు బాధితుడికి ఆర్థిక సాయం

బచ్చన్నపేట, జనవరి 28 : మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన యాపచెట్టు ఆగయ్య ఆనారోగ్యంతో సిద్దిపేటలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేరాడు. సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ నేత, సామాజిక సేవా కార్యకర్త కోడూరి శివకుమార్‌గౌడ్ మంగళవారం దవాఖానకు వెళ్లారు. ఆగయ్యను పరామర్శించిన అనంతరం రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. శివకుమార్‌గౌడ్ మాట్లాడుతూ పేదలకు సాయం చేయడమే తన జీవిత లక్ష్యమన్నారు. ఇందులో భాగంగా సామాజిక సేవ అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వామి, కృష్ణ, రంగయ్య పాల్గొన్నారు.

ధర్మగడ్డ తండాకు వెళ్లే రహదారిపై తీసిన గొయ్యి

తండాకు వెళ్లే రోడ్డును తవ్వడంతో వివాదం..

దేవరుప్పుల, జనవరి 28: మండలంలోని కోలుకొండ శివారు ధర్మగడ్డతండాకు వెళ్లే రోడ్డు స్థలాన్ని రాంచంద్రాపురానికి చెందిన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కేత్వాల నర్సయ్య తవ్వడం వివాదాస్పదంగా మారింది. ధర్మగడ్డకువెళ్లే ప్రధాన రహదారి కావడంతో రాంచంద్రాపురం, ధర్మతండా వ్యవసాయదారులు ఇక్కడి నుంచే నిత్యం ప్రయాణిస్తారు. ప్రస్తుతం ఈ రోడ్డుపై సీసీ పనులు కొనసాగుతుండగా కంకర పోస్తున్నారు. ఈ నేపథ్యంలో రోడ్డు తన భూమిలో ఉందంటూ కేత్వాల నర్సయ్య అడ్డంగా తవ్వడంతో రాత్రి వేళ పలువురు తండావాసులు ఇందులోపడిపోయి గాయపడ్డారని స్థానికులు తెలిపారు. అధికారులు స్పందించి రహదారిని పునరుద్ధరించాలని, రోడ్డును తవ్విని వారిపై చర్యలు తీసుకోవాలని తండావాసులు కోరారు.

టెండర్ల వేలంతో రూ.7.18 లక్షల ఆదాయం

చిల్పూరు ఆలయంలో వేలం నిర్వహిస్తున్న లక్ష్మీప్రసన్న

చిల్పూరు, జనవరి 28 : మండల కేంద్రంలోని బుగులు వేంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం వివిధ కేటగిరీల్లో వేలం నిర్వహించగా రూ.7.18 లక్షల ఆదాయం సమకూరింది. 2025- 2026 సంవత్సరానికి అంగడిలో పశువుల విక్రయ రహదారి, దుకాణాల పన్నుల వసూలుకు వేలం నిర్వహించారు. వీటిని వేలం ద్వారా పాలకుర్తికి చెందిన వీరమనేని హనుమంతు రూ.7.10 లక్షలకు దక్కించుకున్నాడు. సర్వే నంబర్లు 281, 282, 283లోని ఎకరం 26 గుంటల భూమి కౌలు చేసుకునే హక్కును మండల కేంద్రానికి చెందిన గొల్లపల్లి వెంకటేశ్వర్లు రూ.8 వేలకు దక్కించుకున్నాడు. కొబ్బరికాయలు, పూజ సామగ్రి విక్రయం, గండ దీపం వద్ద నూనె సేకరించడం, కొబ్బరి ముక్కలు పోగు చేసుకునుట, తలనీలాలు సేకరించేందుకు చేపట్టిన వేలంను వచ్చే నెల 6వ తేదీకి వాయిదా వేసినట్లు దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ పర్యవేక్షకుడు చిందం వంశీ, చిల్పూరు ఆలయ ఈవో లక్ష్మీప్రసన్న, దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ధర్మకర్త మండలి సభ్యులు గణగోని రమేశ్, వెంకటేశ్వర్లు, జూనియర్ అసిస్టెంట్ మోహన్, అర్చకులు రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణ మాచార్యులు. పాల్గొన్నారు.

బాణాపురం వద్ద అండర్ పాస్ ఏర్పాటు చేయాలి

జనగామ చౌరస్తా, జనవరి 28 : జిల్లా కేంద్రంలో కొత్తగా నిర్మిస్తున్న నేషనల్ హైవే 163 బైపాస్‌పై బాణాపురం వద్ద అండర్ పాస్ ఏర్పాటు చేయాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ విషయమై చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం నాటికి ఐదో రోజుకు చేరాయి. దీక్షలను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోత్కనూరి ఉపేందర్ ప్రారంభించగా, ముఖ్య అతిథిగా ఆవాజ్ సంఘం జిల్లా కార్యదర్శి ఎండీ అజారుద్దీన్ హాజరై మాట్లాడారు. అండర్ పాస్ ఏర్పాటు చేయకుంటే ఆ మార్గంలో ఇతర గ్రామాలకు వెళ్లే ప్రజలతో పాటు స్థానికులు రోడ్డు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని తెలిపారు. ప్రజల ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని సంబంధిత అధికారులు అండర్ పాస్ నిర్మించాలని పేర్కొన్నారు. లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ దీక్షలో లింగం, ప్రశాంత్, మహేందర్, శాలిని, భిక్షపతి, పుష్ప, నాగమణి, స్వామి, వసంత, మహబూబ్ అలీ, వసంత, నీలిమ, రమాదేవి, నజ్మా, కోటయ్య, పద్మ, కుమారి, మమత, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలతో ప్రజలను మోసగించిన కాంగ్రెస్

మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

దేవరుప్పుల, జనవరి 28: ఆరు గ్యారెంటీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు 14 నెలలు గడస్తున్నా ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని బీజేపీ రాష్ట్ర నాయకుడు కర్ర శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పెద్దగోని రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ రాజశేఖర్‌తో కలిసి ఆయన మాట్లాడారు. సంక్షేమ పథకాల పేర గ్రామసభలు నిర్వహించి మండలంలో ఒక గ్రామం లో మాత్రమే కొందరికి అమలు చేస్తున్నారని శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రైతుభరోసా పథకంలో అదిగో పులిలా ఉందన్నారు. దేవాదుల రిజర్వాయర్ల నుంచి జ లాలు విడుదల చెరువులు నింపాలని ఆయన కో రారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు, నాయకులు కాసాని సత్యనారాయణ, గోలి చిన ఉప్పల్‌రెడ్డి, మడికొండ మహేశ్, శ్రీనివాస్, భాస్కర్, మైదం నాగేంద్ర, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

బొమ్మకూర్‌లో లబ్ధిదారుతో మాట్లాడుతున్న అధికారులు

ఇందిరమ్మ ఇళ్ల జాబితాపై అధికారుల సర్వే

నర్మెట, జనవరి 28: రాష్ట్ర ప్రభుత్వం మండలంలో ఎంపిక చేసిన బొమ్మకూర్ పైలట్ గ్రామాన్ని అధికారులు మంగళవారం సర్వే చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో 63 మంది, రేషన్‌కార్డులు 86 మందికి, ఇందిరమ్మ ఇండ్లు 101 మందికి, రైతు భరోసాలో 473 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జాబితాపై హౌసింగ్ ఈఈ చైతన్యకుమార్, ప్రాజెక్టు డైరెక్టర్ మాతృనాయక్, డీఈ భజరంగ్‌దళ్, ఎంపీడీవో అరవింద్, పంచాయతీ కార్యదర్శి సుజాత సర్వే చేశారు. గ్రామసభలో అర్హులైన లబ్ధిదారుల పేర్లు చదివి వినిపించినా మళ్లీ ఎందుకు సర్వే చేస్తున్నారని పలువురు వ్యాఖ్యానించారు. క్షేత్ర స్థాయిలో చేసిన సర్వేలో ఏమైనా లోపాలున్నాయా అని సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.

వృద్ధాశ్రమంలో రిజిస్టర్లను పరిశీలిస్తున్న పింకేశ్‌కుమార్

వృద్ధాశ్రమాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

జనగామ చౌరస్తా, జనవరి 28 : జిల్లా కేంద్రంలోని వృద్ధాశ్రమాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ మంగళవారం తనిఖీ చేశారు. ఆశ్రమంలోని వంట గది, స్టోర్ రూమ్, భోజన శాలతో పాటు నిర్వహణ రిజిస్టర్లను పరిశీలించారు. పలువురు వృద్ధులను ఆప్యాయంగా పలకరించి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పింకేశ్‌కుమార్ మాట్లాడుతూ వృద్ధులకు అందించే సేవలపై నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. వృద్ధుల సంక్షేమాన్ని కొనసాగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమశాఖ అధికారి డీ ఫ్లోరెన్స్, ఎఫ్ఆర్‌వో రాజు, ఆరోగ్యశాఖ పీవో భాస్కర్, ఆశ్రమ నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎరువుల విక్రయాలను ప్రారంభిస్తున్న రామారావునాయక్

పీఏసీఎస్‌లో ఎరువుల విక్రయం ప్రారంభం

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 28 : డివిజన్ కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఎరువుల విక్రయాన్ని జిల్లా వ్యవసాయ అధికారి రామారావునాయక్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీలో ఎరువుల విక్రయం నిర్విరామంగా కొనసాగాలన్నారు. రైతులకు ఇబ్బందులు రాకుండా, ఎరువుల కొరత లేకుండా చూసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. రోజువారి స్టాక్ పట్టిక, అమ్మకాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. రైతుల అభ్యున్నతే ధ్యేయంగా సొసైటీ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు దూదిపాల నరేందర్‌రెడ్డి, ఏడీఏ వసంత సుగుణ, మండల వ్యవసాయ అధికారి చంద్రన్‌కుమార్, జిల్లా వ్యవసాయ టెక్నికల్ అధికారి నిర్మల, డీసీసీ బ్యాంక్ మేనేజర్ మహబూబి, సీఈవో మగ్దుమ్ అలీ పాల్గొన్నారు.



దివ్యాంగుడికి ఎల్క్ట్రిక్ వీల్ సైకిల్ ఇస్తున్న నాయకులు

దివ్యాంగుడికి చిల్పూరు దేవస్థాన చైర్మన్ చేయూత

చిల్పూరు, జనవరి 28 : మండలంలోని బదావత్ రాజు తండాకు చెందిన దివ్యాంగుడు భూక్యా దేవిసింగ్‌కు చిల్పూరు దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు చేయూతనందించారు. మండలంలోని గార్లగడ్డ తండాలో ఇటీవల ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవం నిర్వహించారు.